WWW.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

26-1-2025



## సింగరేణి ఉత్తమ అధికారిగా ఎంపికైన ఎస్ రమేష్

శుభాకాంక్షలు తెలిపిన కాంట్రాక్ట్ కార్మికులు 07



## 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మానవహారం ఏర్పరచి, జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి తెలియజేసారు .

07




# ఆలస్యం తప్పదు..!

## పథకాల అమలులో సందిగ్ధత

- గ్రామసభల్లో భారీగా వచ్చిన దరఖాస్తులు
- వడపోత కార్యక్రమంలో అధికారులు
- కొలిక్కిరాని లబ్ధిదారుల జాబితా

02

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నేటి నుండి అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, ప్రాథమిక స్థాయిలో వాటిని అమలు చేయడం కొంచెం క్లిష్టంగా మారింది. గ్రామ సభల్లో ప్రజల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు మరో మారు రావడంతో అధికారులకు ఈ పరిస్థితి మింగుడుపడని అంశంగా మారింది. భారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఖరారు చేయడం కాస్త సమయం పెట్టే అవకాశం ఉంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాల అమలులో ఊహించని జంట సమస్యలు ఎదురవుతున్నాయి. 26వ తేదీ నుండి అమలుకు రావాలని భావించిన పథకాలు గ్రామ సభల ద్వారా ఉన్న సందిగ్ధత, అర్హుల ఎంపిక, సమగ్ర విచారణ లాంటి కారణాలతో ఆలస్యం అవుతున్నాయి.

### గ్రామ సభలు

జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులు పాటు నిర్వహించిన గ్రామసభలు అధ్యంతం గందరగోళంగా ముగిశాయి. అయితే, ఇప్పటివరకు గ్రామ సభల ద్వారా 1,45,152 దరఖాస్తులు అందాయి. అందులో దాదాపు 51,712 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్లకు, 50,914 రేషన్ కార్డులకు, 5,532 రైతు భరోసా, 36,994 ఆత్మీయ భరోసా పథకాలకు చెందాయి. కానీ, ఈ దరఖాస్తులను పరిశీలించడానికి అధికారులకు కొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

### అర్హుల ఎంపిక

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి, సొంత స్థలం ఉన్న వారిని ఎంపిక చేసే ప్రక్రియలో సమస్యలు వస్తున్నాయి. తొలి జాబితాలో, సొంత స్థలం ఉన్న అర్హుల పేర్లను మాత్రమే ప్రకటించాలని ప్రభుత్వ నిబంధన ఉంది. ప్రభుత్వం, ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలతో ఇళ్లు విడతల వారీగా మంజూరు చేస్తామని ప్రకటించింది. అయితే, మొత్తం నియోజకవర్గం కోసం 3,500 ఇళ్లు మంజూరు చేయాలనే నిర్ణయంతో, అర్హుల ఎంపిక ప్రక్రియ మరింత క్లిష్టతరమైంది. ప్రజలు, తొలి జాబితాలో తమ పేర్లు ఉండాలని భావిస్తూ పోరాటాలు సాగిస్తున్నారు.



## క్రీడలతో మంచి ఆరోగ్యం

ప్రస్తుత ఆధునిక జీవనంలో క్రీడలతో మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని ఖమ్మం నగరపాలక మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్( వైఎంసిఏ) ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఖమ్మం మమతా రోడ్డులోని హార్వెస్ట్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలకు ముఖ్యఅతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.

FOLLOW: @ANNTELUGU
26-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# మానవతా సందేశంతో ప్రపంచాన్ని అలరించిన భారత్

- సామాజిక సమరసతకు మార్గదర్శకుల మహనీయులు
- స్వామి వివేకానంద నుండి ఆదిశంకరుల వరకు ధర్మబోధకులు
- భారతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రపంచం నీరాజనం
- సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్

**ఖమ్మం, జనవరి 25: మహా:** భారతదేశం ప్రపంచ దేశాల ప్రజల హృదయాలను గెలుచుకున్న ఏకైక దేశంగా నిలిచిందని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం టీటీడీ కల్యాణ మండపంలో అహల్య భాయి హెూల్కర్ త్రిశతాబ్ది ఉత్సవాల సందర్భంగా సమతా మూర్తుల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం చూపుతూ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. స్వామి వివేకానంద ప్రస్తావన చేస్తూ ఆయన మానవతావాద భావాలను ప్రపంచదేశాలకు చేరవేసి భారతదేశ గొప్పతనాన్ని చాటారని పేర్కొన్నారు. ధర్మ ప్రబోధనలో వివేకానంద విశేషంగా కృషి చేసి, నాలుగు వేల మంది శిష్యులను భారతదేశానికి తీసుకురావడం ఒక గొప్ప ఘనతగా అభివర్ణించారు. వివేకానందుని గురువు రామకృష్ణ పరమహంసను కలియుగ అవతార పురుషుడిగా వర్ణించారు.

## అంబేద్కర్ ప్రభావం

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురించి ప్రసాద్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. విదేశీ భావజాలాల నుంచి వచ్చిన మత సిద్ధాంతాలను తిరస్కరించి బుద్ధుడిని గౌరవించిన అంబేద్కర్, భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి వెలుగు నిచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం పోరాడిన విప్లవకారుడని అభివర్ణించారు.

## ఆదిశంకరాచార్యులు, సావిత్రిబాయి పూలే గొప్పతనం

ప్రసాద్ ఆదిశంకరాచార్యుల ధర్మప్రబోధనను గుర్తు చేస్తూ, వేదాలు నేర్చుకోవడం కోసం చిన్న వయసులోనే హిమాలయాలకు వెళ్లి 3,000 కిలోమీటర్ల ప్రయాణం చేసిన శంకరాచార్యులు భారతీయ సంస్కృతికి ధార్మిక పునాదులు అందించిన గొప్పవాడని అన్నారు. బాలికల విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే భారతదేశానికి మొదటి ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచారని వివరించారు.

## భారతీయ మహనీయుల కీర్తి

రామానుజాచార్యులు, బసవేశ్వరుడు, సంత్ రవిదాస్, పోతులూరి వీరబ్రహ్మం, భాగ్యరెడ్డి వర్మ వంటి మహనీయులందరూ భారతీయ సాంస్కృతిక విలువలను ప్రపంచానికి చాటారని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచారకర్త రామకృష్ణారెడ్డి, సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి కోటిరెడ్డి, కార్యదర్శి ఎలమంచిలి మధు, ఉపాధ్యక్షులు తీగ రాములు, గౌరవాధ్యక్షులు కుంచపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



### భారతదేశం: భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

భారతదేశం 10,000 భాషలు, 3,000 కులాలను కలిగి ఉన్నప్పటికీ, భిన్నత్వంలో ఏకత్వం చూపుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, ఇది మిగతా దేశాలకు స్ఫూర్తిదాయకమని ప్రసాద్ అభిప్రాయపడ్డారు.

### భారతదేశం ధర్మబోధనలో మార్గదర్శకం

భారతీయ సాంస్కృతిక వారసత్వం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తోందని, భారతదేశం బుద్ధుడు, వివేకానందుడు, అంబేద్కర్, ఆదిశంకరాచార్యుల వంటి మహనీయుల పునీతమైన దేశమని ప్రసాద్ పేర్కొన్నారు.



# ఆలస్యం తప్పదు..!

**ఖమ్మం , జనవరి 25, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నేటి నుండి అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, ప్రాథమిక స్థాయిలో వాటిని అమలు చేయడం కొంచెం క్లిష్టంగా మారింది. గ్రామ సభల్లో ప్రజల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు మరో మారు రావడంతో అధికారులకు ఈ పరిస్థితి మింగుడుపడని అంశంగా మారింది. భారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఖరారు చేయడం కాస్త సమయం పెట్టి అవకాశం ఉంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాల అమలులో ఊహించని జంట సమస్యలు ఎదురవుతున్నాయి. 26వ తేదీ నుండి అమలుకు రావాలని భావించిన పథకాలు గ్రామ సభల ద్వారా ఉన్న సందిగ్ధత, అర్హుల ఎంపిక, సమగ్ర విచారణ లాంటి కారణాలతో ఆలస్యం అవుతున్నాయి.

ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయతీలలో జరిగిన గ్రామ సభల ద్వారా పథకాలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. గ్రామీణ ప్రజలు మొదటి నుండి ఆసక్తిగా దరఖాస్తు చేసుకున్నారు. 51,712 మంది ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేశారు. దీనితో పాటు, 50,914 మంది రేషన్ కార్డుల కోసం, 5,532 మంది రైతు భరోసాకు, 36,994 మంది ఆత్మీయ భరోసా పథకానికి దరఖాస్తు చేశారు. ప్రభుత్వం, వీటిని ప్రామాణికంగా పరిశీలించి అర్హులైన వారికి సహాయం అందించాలని నిర్ణయించింది. ఈ ప్రవర్తనపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. "అర్హులైన వారికి పథకాలు అందించడం మాకు మానవతా బాధ్యత. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని ఆయన చెప్పారు. అదే సమయంలో, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాల గురించి కూడా స్పష్టమైన అంగీకారాలు ఇచ్చారు. కానీ, ఇప్పటివరకు అందిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించడానికి అధికారులకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియలో ప్రత్యేకంగా, సొంత స్థలం ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలని ప్రభుత్వం ప్రకటించినా, అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాతే పూర్తి జాబితా విడుదల చేస్తామని వారు చెప్పారు. ప్రభుత్వం ఆందోళన లేకుండా పథకాలను త్వరగా అమలు చేసే ప్రయత్నం చేస్తోంది. అయితే, గ్రామీణ ప్రాంతాలు ప్రధానంగా ఈ పథకాలపై ప్రాధాన్యత చూపించడం, వారి ఆశలు మరియు అవసరాలను తీర్చడం ఈ ప్రక్రియకు పెద్ద అడ్డంకిగా మారాయి. సంక్షేమ పథకాలపై ప్రజల ఆసక్తి, అభ్యర్థన మరియు ప్రభుత్వ చర్యలు క్రొత్త అడుగులవుతున్నప్పటికీ, గ్రామ సభల ద్వారా వచ్చిన గందరగోళం, అవాంతరాలు, తాత్కాలికంగా వాయిదా పడే ప్రక్రియలు ప్రభుత్వకు ఒక పెద్ద పరీక్షగా మారాయి.

మహా పత్రిక

# నాలుగు పథకాల ప్రారంభానికి సర్వం సిద్ధం



**ఖమ్మం, జనవరి -25:మహా:** నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఏస్ అన్నారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలు

**వైరా, జనవరి 25, మహా:** వైరా నియోజకవర్గ కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైరా రింగ్ రోడ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. మంచి నాయకుడిని ఎన్నుకోవడంలో ఓటు కీలకమని, ఇది ప్రజల గొంతుకగా నిలుస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## నాగులవంచ గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం

**చింతకాని. జనవరి 25(మహా ):** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నాగులవంచ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయితీ కార్యదర్శి బుద్దే. చిరంజీవి గ్రామస్తులతో,ఓటర్ల తో ప్రతిజ్ఞ చేప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఓటు యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,గ్రామ పెద్దలు ముత్తినేని వెంకటేశ్వర్లు, వంకాయలపాటి రోశయ్య, ఆలస్యం శంకర్, యేసు గోపయ్య ,బైరు రమేష్, అంగన్వాడీ టీచర్స్ మణి, చంద్రకళ,సుజాత, గ్రామపంచాయతీ సిబ్బంది తురక వెంకటేశ్వర్లు,మంద రాజ్కుమార్, మార్కపుడి రాంబాబు,కందిమల్ల బుచ్చిబాబు, పడిశాల గోపి, షేక్ భాషాసాహెబ్,భహాటం ఫణిరాజు, దేశబోయిన కొండలు,కంభం పద్మ, వోర్సు పుష్ప,పడిశాల యశోద, రాళ్ళబండి వెంకట నాగ సురేందర్ రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ మురికీపూడి నాగరాజు,ఐకెపి విఓఏ లు విక్టోరియా,హెప్సిభా, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జస్టిస్‌గా ఈడ తిరుమలదేవి



**పెనుబల్లి, జనవరి 25 , మహా:** జస్టిస్ ఈడ తిరుమల దేవి హైకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైనట్లు శుక్రవారం పత్రికలు, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు ఏడ చె న్నయ్య నాలుగో కోడలు తిరుమల దేవి రాష్ట్రంలో న్యాయశాఖ పరంగా అత్యున్నత పదవిని అలంకరించటం పట్ల ఆనంద ఉత్సవాలు వ్యక్తం చేశారు. తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ శనివారం ప్రమాణం చేయించారు. సంగారెడ్డికి చెందిన జస్టిస్ తిరుమలదేవికి ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ ఈడా చెన్నయ్య గారి 4వ కుమారుడు హైకోర్టు న్యాయవాది ఈడా శేషగిరిరావుతో 1988వ సంవత్సరంలో వివాహం జరిగింది. జస్టిస్ ఈడ తిరుమలదేవి 1964 జూన్ 2వ తేదీన సంగారెడ్డిలో జన్మించారు.

## భవిష్యత్తు మార్చేది ఓటరే



**మధిర రూరల్, జనవరి 25 , మహా:** 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం మధిరలో మధుర సివిల్ కోర్ట్ జడ్జ్ కార్తీక్ రెడ్డి,తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఎండిఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9.30 గం టలకు స్థానిక శ్రీనిధి డిగ్రీ కాలేజ్ నుం డి ట్యాంక్బండ్ మీదగా వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ అధికారులు, బీఎల్ఓ, ఆర్పీలు, విద్యార్థులు, ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

## షటిల్ టోర్నమెంట్ ప్రారంభం



**ఖమ్మం సిటీ, జనవరి 25 , మహా:** ఖమ్మం నగరంలో షటిల్ (డబుల్స్) టోర్నమెంట్‌ను జిల్లా పరిషత్ సీఈవో దీక్షిత్ రైనా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఆటలు వ్యక్తిత్వ వికాసానికి, మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. జడ్పీ ఎం ఎస్ పి ఎల్, మోమినన్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ జనవరి 24 నుంచి 26 వరకు జరుగనుంది. కార్యక్రమానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేష్, ఎం. రవీంద్ర ప్రసాద్, వెంకటపతి రాజు, టోర్నమెంట్ చైర్మన్ ఎండి అబ్దుల్ హకీం, ఎస్.కే నాగోల్ మీరా, ఎస్.కే షరీఫ్, ఎస్.కే జానీ, ఎండి దౌలత్, ఎండి రజబ్ అలీ, ఎండి ఆసిఫ్, ఎండి సాజిద్, ఎండి షబ్బీర్, దేకాసు కాజా, ఇలియాస్, అజీజ్, జుబేర్ పాషా, రెఫరీ రోహిత్, ఏషియన్ స్పోర్ట్స్ మౌజం, సన్నీ తదితరులు హాజరయ్యారు.

## ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి




**ఖమ్మం, జనవరి -25:మహా:** ఎన్నికలలో ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.

FOLLOW: @ANNTELUGU
26-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

**ఖమ్మం, జనవరి -25:మహా:** జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల (పాత కలెక్టరేట్) నుంచి పాత బస్టాండ్ వరకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ ఓటర్ చైతన్య ర్యాలీ విజయవంతంగా జరిగింది. ర్యాలీ ముగింపు సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో మానవ హారం నిర్వహించి ఓటు హక్కు గొప్పతనాన్ని అధికారులు వివరించారు. అనంతరం శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో సీనియర్ సిటిజెన్ల కు సన్మానం చేశారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అధికారులు మెమెంటో, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలపై మంత్రులు స్పందించాలి

**ఖమ్మం సిటి, జనవరి 25, మహా:** ఖమ్మం జిల్లా విద్యారంగ సమస్యల పరిష్కారంలో జిల్లా మంత్రులు శ్రద్ధ వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి డి ఎస్ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పి డి ఎస్ యు నగర ముఖ్యుల సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన సమస్యల పరిష్కారంపై మంత్రుల బాధ్యతను ప్రశ్నించారు. జిల్లాలో యూనివర్సిటీ స్థాపన కొరకు అసెంబ్లీలో గానీ క్యాబినెట్ సమావేశాల్లో గానీ చర్చించకపోవడం ప్రజల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా, జేఎన్ టీయూ మెడికల్ కాలేజీ నిర్మాణం నిలకడగా సాగకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు.



## చదువుకు పేదరికం అడ్డుకాదు

**ఖమ్మం సిటి, జనవరి 25, మహా:** చదువు కు పేదరికం అడ్డుకాదని, నిర్దిష్ట ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు అని ఎస్ బిఐటి, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ డే వేడుకలు శనివార స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసం గా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు అన్నారు. 26 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించిందని తెలిపారు. తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**పాలేరు, జనవరి 25, మహా:** మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. శనివారం కూసుమంచి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్రం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ) కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వంట కార్మికులు అందజేశారు.





# సంక్షేమ పథకాలతో అభివృద్ధి దిశగా రాష్ట్రం

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

**ఖమ్మం సిటి, జనవరి 25, మహా:** ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పత్రికా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీసి సమస్యల పాల్జేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అప్పులను అధిగమిస్తూ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, టీఆర్ఎస్ అసహనంతో అనవసర విమర్శలు చేస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో పుచ్చకాయల వీరభద్రం, కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, పర్వత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టంగా తెలియజేశారు.



## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం

**బోనకల్,జనవరి 25, మహా:** మండల కేంద్రంలో కస్తూరిబా బాలికల విద్యాలయంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,ఎంపీడీవో రూరావత్ రామదేవి, ఎస్సై కడగండ్ల మధుబాబు,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య,రెవెన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కెజీబీవీ ఆవరణంలో విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్లే కార్డ్స్ ను చేత పట్టుకుని,ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ ఊరేగింపుగా బోనకల్ ప్రధాన కూడలి వరకు వచ్చు విద్యార్థులతో కలసి మానవహారంగా ఏర్పడి ప్రతి ఓటరు తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**నేలకొండపల్లి, జనవరి 25 మహా:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీయంఆర్ఎఫ్) నిరుపేదలకు వరంలాంటిదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు. మండలం కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం లో దరఖాస్తు చేసుకున్న చాలా రోజుల వరకు అందేవి కావని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలలోపే అందించే ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొర్లకుంట్ల నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు పాల్గొన్నారు.

## సౌకర్యాలు ఎలా ఉన్నాయి...!

**నేలకొండపల్లి, జనవరి 25 మహా:** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని తమిళనాడు కు చెందిన పాపులేషన్ రీసెర్చ్ కేంద్రం బృందం శనివారం మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీలు చేశారు. తొలుత మండల కేంద్రంలోని సీహెచ్సీ లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. రోగులకు అందుతున్న సేవల గురించి వార్డులలో రోగులను కలిసి సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ల్యాబ్, ఆపరేషన్ వార్డులు, కాన్పుల గదులు, రోగుల పరీక్ష గదులను పరిశీలించారు. హస్పిటల్ కు వచ్చిన రోగుల ను కలిసి అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం ప్రతినిధి మురుగేషన్ మాట్లాడారు.. జిల్లాలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, మురుగేషన్ మాట్లాడారు.. జిల్లాలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, సీహెచ్సీ సెంటర్ల ను ఐదు రోజుల పాటు తనిఖీలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, మరియు కేంద్ర పథకాల పని తీరు గురించి నివేదిక ను అందించనున్నట్లు పేర్కొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# రహదారుడు ఆక్రమిస్తే సహించేది లేదు

**ఖమ్మం సిటీ, జనవరి 25, మహా:** రహదారులను ఆక్రమించుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని మునిసిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య స్పష్టం చేశారు. శనివారం నాడు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పాండురంగాపురం ప్రాంతంలో రోడ్లపై ఏర్పాటు చేసిన ర్యాంపులు, పూల మొక్కల కోసం వేసిన కుండీల గద్దెలను టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో నివసించే ప్రజలందరూ రోడ్లపై ర్యాంపులు నిర్మించటం, పూల మొక్కల కోసం కుండీలు లేదా గద్దెలు ఏర్పాటు చేయటం పూర్తిగా నిషేధించబడిందని తెలియజేశారు. ఇలాంటి నిర్మాణాలు రహదారులను క్షీణతకు గురి చేయడంతో పాటు రోడ్ల విస్తీర్ణాన్ని తగ్గిస్తాయని, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తిస్తున్నాయని ఆయన అన్నారు. ర్యాంపులు, పూల మొక్కల గద్దెల వల్ల రహదారుల వెడల్పు తగ్గడంతో వాహనదారులు సౌకర్యంగా ప్రయాణం చేయలేకపోతున్నారు. ఈ నిర్మాణాలు రోడ్లపై ట్రాఫిక్ సమస్యలను సృష్టించడంతో పాటు ప్రజల భద్రతకు కూడా



ప్రమాదకరమని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, పూల మొక్కల కోసం వేసిన కుండీలు లేదా దిమ్మెలు కాలువలపై నిర్మించబడటం వల్ల మట్టి కాలువల్లోకి చేరుతోంది. దీనివల్ల కాలువలు పూడుకుపోయి, నీటి ప్రవాహం ఆగిపోతోంది. కాలువల శుభ్రత నిర్వహణ కూడా కష్టతరమవుతోందని కమిషనర్ గారు తెలిపారు. నగరంలోని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించి, ఇలాంటి నిర్మాణాలు చేపట్టకుండా సహకరించాలని ఆయన కోరారు. ప్రజలు తమ ఇళ్ల ముందు రోడ్లపై నిర్మించిన ర్యాంపులు, పూల కుండీలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. అలాంటి నిర్మాణాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖమ్మం నగరపాలక సంస్థ సమర్థవంతమైన రోడ్డు నిర్వహణకు కట్టుబడి ఉందని, ప్రజల సహకారం కీలకమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ చర్యల వల్ల రహదారులు విశాలంగా మారి ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, కాలువలు శుభ్రంగా ఉండి నీటి ప్రవాహం నిరాటంకంగా కొనసాగుతుందని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. నగరంలో ప్రజలందరూ నగర పాలక సంస్థ ఆదేశాలను గౌరవించి సహకరించాలని పిలుపునిచ్చారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**చింతకాని, , (మహా):** జనవరి 25: మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం తమకు అర్హత ఉన్న తమకు వద్దని తమకు కేటాయించిన రెండిళ్ళు నిరుపేదల కేటాయించాలని దాతృత చాటుకున్నారు. గ్రామానికి చెందిన మధిర శ్రీనివాస్ రెడ్డి ఇనుకుళ్ళ సుధాకర్ రెడ్డి లకు గత రెండు రోజుల క్రితం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి గ్రామంలో అర్హత ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ నిరుపేదలకు ఇవ్వాలని లిఖిత పూర్వకంగా పంచాయతీ కార్యదర్శి కి వినతి సమర్పించారు. గ్రామంలో ఇల్లు మంజూరైన తమకు వద్దని నిరుపేదలకు కేటాయించాలని కోరిన శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి, అలవాల జనార్ధన్ అలవాల వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



### నాలుగు పథకాల అమలుకు
## మోడల్ విలేజిగా గార్లపాడు

**బోనకల్, జనవరి 25,మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుండి అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి రోజు మండలంలో ఒక గ్రామాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అర్హత ధ్రువీకరణలను అందజేయనున్నారు. అందులో భాగంగా మండలంలో గార్లపాడు గ్రామాన్ని ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలు అందజేయడంతో అధికారులు మోడల్ విలేజ్ గా గార్లపాడు గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ను అధికారులు అందించనున్నారు. గార్లపాడు మోడల్ విలేజ్ గ్రామంగా ఎంపిక చేయటం పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,మాజీ సర్పంచ్ దారెల్లి వెంకట నరసమ్మ, గ్రామ కాంగ్రెస్ నాయకులు దారెల్లి సుందర్రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్లు నిర్మాణం పనులు పూర్తి చేయాలి...

**పాలేరు, జనవరి 25,మహా:** కూసుమంచి మండలంలో చేపట్టిన సీసీ రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని బీజేపీ మండల నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి కోరారు. శనివారం కూసుమంచి తహసిల్దార్ కరుణ శ్రీ కి బీజేపీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్, సీసీ రోడ్ల నిర్మాణం తరువాత రోడ్డు కు ఇరువైపుల రెండు అడుగులు దూరం వరకు మట్టితో చదును చేయాలి కానీ ఎక్కడా కూడ అలా చేయలేదు, వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది అదేవిధంగా సంబధిత కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది. తక్షణం స్పందించిన తహసిల్దార్ కరుణ శ్రీ వినతి పత్రాన్ని సంబధిత అధికారులకు పంపించటం జరుగుతోంది చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిట్టల వేణు గుండా విజయ్ పాల్ రెడ్డి, దామల్ల కోటి పాల్గొన్నారు



## ఇంటర్నెట్ సేవల సంస్థలకు బాలల హక్కులపై శిక్షణ

**ఖమ్మం సిటీ, జనవరి 25, మహా:** స్వోప్ ఆర్డి ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో అంతర్జాల సేవల సంస్థలకు బాలల హక్కులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టీటీడీసీ భవనంలో బీఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్, వెలాసిటీ, హైరిచ్, ఎగ్జిస్టెల్, రెయిన్‌బో నెట్ ప్రతినిధులు పాల్గొన్నారు. స్వోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ మాట్లాడుతూ, అంతర్జాల వినియోగంలో బాలలకు ఎదురయ్యే సమస్యలు, లైంగిక మరియు మానసిక వేధింపులను నిరోధించడానికి పూర్తిస్థాయి అవగాహన కల్పించామని తెలిపారు. సైబర్ సెల్ డీఎస్పీ ఫణీంద్ర శర్మ మాట్లాడుతూ, డిజిటల్ సమాజంలో అంతర్జాల వినియోగం కీలకమైనదని, అయితే బాలలు, మహిళలు వేధింపులకు గురవడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు.



## హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, జనవరి 25, మహా:** జిల్లాలో పర్యటనకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులు గౌరవనీయులు జస్టిస్ పి. శ్రీసుధా, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్ గారిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సాయంత్రం నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ చేరుకున్న న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆ తరువాత పోలీస్ కమిషనర్ పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు జిల్లా పోలీసు వ్యవస్థ పనితీరు గురించి ప్రశంసలు అందజేశారు. వారు న్యాయ, శాంతి, భద్రత అంశాలపై పోలీసులు చేపడుతున్న చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీసు అధికారులు, జిల్లా న్యాయవాద సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలతో అభివృద్ధి దిశగా రాష్ట్రం

**ఖమ్మం సిటీ, జనవరి 25, మహా:** ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పత్రికా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీసి సమస్యల పాల్జేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అప్పులను అధిగమిస్తూ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.



FOLLOW: @ANNTELUGU
26-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ

**నేలకొండపల్లి, జనవరి 25 మహా:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ జె.మానిస్రవ్ మాట్లాడారు...18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు పొందాలని సూచించారు. ఓటు కలిగిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని అన్నారు. ఓటు ను అమ్ముకోవద్దని, ఓటు విషయంలో నైతిక విలువలు కలిగి ఉండాలనీ సూచించారు. ఓటు యొక్క విలువ తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధుసూధన్రావు, బీ.రవి, ఎన్నికల విభాగం జూనియర్ సహాయకులు జె.ఎస్.సింగ్, వివిధ శాఖల అధికారులు, కళాకారులు, విద్యార్థులు. పాల్గొన్నారు.




## అన్ని అర్హతలు ఉన్నా అన్యాయం చేశారు

**ఖమ్మం సిటి, జనవరి 25 : మహా:** టోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు అన్ని అర్హతలు ఉన్నా తనకు అన్యాయం చేశారని ఖమ్మంకు చెందిన రేగళ్ల యాదగిరి ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగళ్ల యాదగిరి మాట్లాడుతూ... సెప్టెంబర్ 19, 2024లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు నోటిఫికేషన్ విడుదల చేశారు. డ్రైవర్ పోస్ట్ కు కావలసిన అన్ని అర్హతలు ఉన్న తనను కాకుండా హ్యాండీక్యాప్డ్ తో పెన్షన్ తీసుకుంటూ, తనకంటే పది సంవత్సరాల సీనియారిటీ తక్కువ, అదేవిధంగా తనకంటే తక్కువ వయస్సు గల షేక్ అక్బర్ ను అక్రమ పద్ధతిలో ఎంపిక చేసి తనకు అన్యాయం చేశారని రేగళ్ల యాదగిరి ఆరోపించాడు.




## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు వితరణ

**పాలేరు, జనవరి 25, మహా:** కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం ప్రాథమికోన్నతి పాఠశాల విద్యార్థులకు అక్కడే స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జీవీ కృష్ణకుమారి, వారి చిన్ననాటి మిత్రుడు రాయల కృపాలుడు ఆర్థిక సహకారం అందించారు. ముత్యాలగూడెం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులం దరికీ అవసరమైన వస్తువులు పాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు, షార్ప్ నర్లు పలకలు అందజేశారు. వారి ఉదార స్వభావానికి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులందరి తరపున కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి పాల్గొని విద్యార్థులకు అందజేశారు.



## గణతంత్ర దినోత్సవం పట్ల అవగాహన

సత్తుపల్లి, జనవరి 25: మహా: నేడు జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పి కల్పించారు. శనివారం విద్యార్థులకు కబడ్డీ తదితర క్రీడల పోటీలు నిర్వహించారు. విద్యార్థులచే వివిధ కృతులలో పిరమిడ్ విన్యాసాలు చేయించారు. స్వతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకంలోని మూడు రంగులు, అశోక చక్రం యొక్క ఆవశ్యకత, విశిష్టత వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మన జాతీయ పతాకం దేశము యొక్క ఐక్యతను, సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని, గొప్పతనాన్ని ,దేశభక్తిని చాటుతుందని విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్దదైన భారత రాజ్యాంగ రచనకు చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు.



# క్రీడలతో మంచి ఆరోగ్యం

**ఖమ్మం సిటి, జనవరి 25: మహా:** ప్రస్తుత ఆధునిక జీవనంలో క్రీడలతో మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని ఖమ్మం నగరపాలక మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్( వైఎంసిఏ) ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఖమ్మం మమతా రోడ్డులోని హార్వెస్ట్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలకు ముఖ్యఅతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలి సర్వీస్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మేయర్ నీరజ మాట్లాడుతూ... సామాజిక సేవలో వైఎంసీఏ ఎల్లప్పుడు ముందుండటం అభినందనీయమన్నారు. విద్యార్థులు, యువత చదువులో పడి ఆటలు మర్చిపోతున్న తరుణంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేయడం శుభపరిణామం అని పేర్కొన్నారు. ఆటలు ఆరోగ్యానికి మంచివి, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని వాలీబాల్ జట్లకు లీగ్ దశ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ గేర కార్తిక్, వై ఎం సి ఏ అధ్యక్షుడు, కార్పొరేటర్ బిజీ. క్లెమెంట్, జనరల్ సెక్రటరీ జడ్. టి. సుధాకర్, కోశాధికారి పీఏజె. శేఖర్ రాజు, ఉపాధ్యక్షుడు జిపివి.శేఖర్ బాబు, సంయుక్త కార్యదర్శి ఎం.గౌతమి శిల్ప, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కే.జోర్డాన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జేపీ.సత్యనందం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజశేఖర్, జోసెఫ్ రామారావు, కనపర్తి సంజీవరావు పాల్గొన్నారు



## వైరాలో వైడ్రా ఏర్పాటు చేయాలి




**వైరా, జనవరి 25, మహా:** వైరా పరిధిలో చెరువులు కుంటలు, ప్రభుత్వ భూములు కాపాడేందుకు హైదరాబాద్ తరహా వైడ్రా ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో కబ్జాలకు గురి అయిన చెరువులు , ప్రభుత్వ భూములు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ తోపాటు వందల ఎకరాల ప్రభుత్వ భూములు, చెరువులు భూములు కబ్జా చేసి నీటి నిల్వ సామర్థ్యం తగ్గి చివరి భూముల పంటలకు నీరు అందడం లేదు అన్నారు, కోట్ల రూపాయలు విలువచేసే భూములు కబ్జా చేసి విక్రయం చేస్తున్నారు అని అన్నారు, ప్రైవేట్ వ్యక్తులు నుంచి ప్రభుత్వ భూములు కాపాడేందుకు హైదరాబాద్ తరహా వైడ్రా ఏర్పాటు చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, వడ్లమూడి మధు, పాసంగులపాటి రవి, మోదుగు వెంకట్, ఖాసిం, ప్రసాద్, తదితరులు పాల్గొన్నా

## నేటి రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయండి

**కూసుమంచి, జనవరి 25, మహా:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాద్ వేదికగా మరో బహిరంగ సభకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో అందుకు సమాజంలోని అన్ని రాజకీయ వర్గాల మద్దతు కూడగట్టేందుకు అఖిలపక్ష నాయకుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు మండల కేంద్రంలో నేడు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కొమ్ము ప్రసాద్ తెలిపారు. శనివారం కూసుమంచి లో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయం వర్గీకరణ పై ఎలా ఉందో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న న్యాయబద్ధమైన పోరాటానికి సమాజం మద్దతు కూడగట్టేందుకు మందకృష్ణ మాదిగ ఇప్పటికే దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టారని తెలిపారు. ఇప్పటికే భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో పరిష్కరించుకునే సమస్య అని తీర్పు వెలువరించిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకొని అమలు చేయాలని అప్పుడే రాజ్యాంగ పలాలు అట్టడుగు వర్గాలకు అందుతాయి అని తెలిపారు. అందులో భాగంగానే కూ సుమంచి మండలంలోని అఖిలపక్ష నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని నాయకులంతా సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం...

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మానవహారం ఏర్పరచి, జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి తెలియజేసారు . కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పౌరులు అందరూ నిష్పక్షపాతంగా ప్రశాంతంగా ఎన్నికలలో ఓటు వేయవలసిందిగా మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు . 18 సంవత్సరాల నుండిన యువతి యువకులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేసారు . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వకృత్వ ,వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం





చేసారు. బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీస్ అవార్డును కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, డిఎంఎల్ టి సాయి కృష్ణ కు అందజేయడం జరిగింది .కొత్తగూడెం కింద నూతన ఓటర్లకు ఎపిక్ కార్డ్స్ అందజేశారు. ట్రాన్స్ జెండర్ ఓటర్లకు సన్మానం చేశారు. సీనియర్ సిటిజన్ ని కూడా సన్మానించారు. .డిసైబుల్ ఓటర్ ను కూడా సన్మానించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సీనియర్ సిటిజన్స్ నూతన ఓటర్లు సుమారు 2000 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విద్య చందన, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో మధు, డి.ఎస్.పి రెహమాన్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి, ఎలక్షన్ సెల్ తాసిల్దార్, ధారా ప్రసాద్, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, లక్ష్మీదేవి పల్లి తాసిల్దార్ ప్రసాద్, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, చుంచుపల్లి తాసిల్దార్ కృష్ణ, పాల్వంచ తాసిల్దార్ వివేక్, రంగాప్రసాద్, అంజాద్ భాష , డిఎం ఎల్ టి సాయి కృష్ణ విద్యార్థులు సెయింట్ మేరీస్, సింగరేణి గర్ల్స్, వివేకవర్ధని మొదలగు విద్యాసంస్థల వారు పాల్గొన్నారు.

# సింగరేణి ఉత్తమ అధికారిగా ఎంపికైన ఎస్ రమేష్

## శుభాకాంక్షలు తెలిపిన కాంట్రాక్ట్ కార్మికులు



**మణుగూరు, మహా :** జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మణుగూరు ఏరియా ఉత్తమ సింగరేణి అధికారి గా ఎంపికైన ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం పర్సనల్ సలగల రమేష్ కి మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆయన కార్యాలయంలో శాలువాతో సత్కరించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు మంగీలాల్ మాట్లాడుతూ పర్సనల్ డిపార్ట్మెంట్లో సంక్షేమ అధికారిగా పర్సనల్ మేనేజర్ గా గత 14 సంవత్సరాలుగా వివిధ హోదాలలో మణుగూరు ఏరియాతో చక్కని సంబంధాలు కలిగిన అధికారిగా సమయానికి కార్మికుల ఇటు కార్మికులకు అటు యాజమాన్యానికి చక్కని వారధిగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా, సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా అనేక స్వచ్ఛంద సంస్థలకు సంస్థ నుండి ఇతోధిక తోడ్పాటు అందే విధంగా తల్లో నాలుకల చురుకైన పాత్రను పోషించడమే కాకుండా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి పలు సమస్యల పరిష్కారంతో పాటు పిఎఫ్ పాస్ బుక్కులు సమయానికి అందే విధంగా సహకరిస్తున్న డీజిఎం పర్సనల్ ఏరియా అధికార ప్రతినిధి రమేష్ మణుగూరు ఏరియా ఉత్తమ సింగరేణి అధికారిగా ఎంపిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే నిజాయితీ నిబద్ధతతో సింగరేణిలో ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కాంట్రాక్ట్ కార్మికులు అమృత రావు కే గురుమూర్తి జి నాగేశ్వరరావు ఎం సాంబయ్య ఐ గోపి ఎం గురు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్‌కు

# స్పెషల్ అవార్డ్..

**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ స్పెషల్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో శనివారం జరిగిన 15వ నేషనల్ ఓటర్ల దినోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పిఓ రాహుల్ అవార్డు స్వీకరించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో బెల్లంపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా బి.రాహుల్ ఐఏఎస్ విజయవంతంగా నిర్వహించిన విధులకు గాను ఈ ప్రత్యేక అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రత్యేక అవార్డును అందుకున్న భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ ని ఐటీడీఏ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన అభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ ద్వారా ఎంతగానో కృషి చేస్తున్న పిఓ రాహుల్ ఐఏఎస్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



# నేడు చికెన్ మటన్ షాపులు తెరవొద్దు

**ఖమ్మం, జనవరి 25, మహా:** ఖమ్మం నగర పరిధిలోని చికెన్, మటన్ చేపల దుకాణదారులకు కమిషనర్ అభిలాష్ అగస్య కీలక ప్రకటన చేశారు. జనవరి 26 – రిపబ్లిక్ డే సందర్భంగా, అందరు తమ వ్యాపారాలను మూసివేయాలి అని ఆదేశించారు. ఆదేశాలు ఉల్లంఘించినట్లయితే, భారీ జరిమానా విధించబడుతుంది, ఇతర కఠిన చర్యలు తీసుకుంటారు. సంబంధిత ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం కూడా తప్పనిసరిగా అమలు చేయబడుతుంది. ఈ ఆదేశాల ఉల్లంఘనను పట్టించుకునే పరిస్థితి లేదు అని కమిషనర్ స్పష్టం చేశారు. రిపబ్లిక్ డే పట్ల గౌరవంతో, నగరంలో శాంతియుత వాతావరణం కల్పించడమే ఉద్దేశ్యమని ఆయన అన్నారు. ఈ విధమైన ఆదేశాలను తీసుకోవడం ద్వారా స్థానిక ప్రజలందరికీ సౌకర్యం కల్పించాలని కమిషనర్ కోరారు. నగర పాలక సంస్థ అధికారులు ఈ ఆదేశాలను కఠినంగా అమలు చేయాలని నిర్దేశించారు.



# పథకాలు ప్రారంభానికి ధర్మతండా ఎంపిక

**పాలేరు, జనవరి 25:మహా:** నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో అర్హత కల్గిన వారి జాబితా సిద్ధం చేసిన అధికారులు, వారందరికి పథకాలను అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించగా, అందుకు గాను అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



# మండలంలో మోడల్ విలేజ్‌గా రేపల్లె వాడ ఎంపిక..

**చింతకాని, (మహా):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేపటి నుండి అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి రోజు చింతకాని మండలంలో ఒక గ్రామాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అర్హత ధ్రువీకరణలను అందజేయనున్నారు. దీనిలో భాగంగా చింతకాని మండలంలో రేపల్లెవాడ గ్రామాన్ని ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ను అందించనున్న అధికారులు.



# మన రాజ్యాంగమే మన బలం..

**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** 76వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో భారత రాజ్యాంగం పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతిని పొందుపర దీన్ని సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన దేశంలో రాజ్యాంగమే సర్వ శక్తివంతమైనదని, అదే ప్రజలందరి బలమన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అందరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలన్న ఉద్దేశంతోనే రాజ్యాంగ ప్రతిని సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో పొందుపరిచినట్లు వివరించారు. భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని ఇచ్చిన మహనీయులను ఎప్పుడూ స్మరించుకోవాలన్నారు.

